'గగన్ మూన్'కు మాడ్యూల్ సిద్ధం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

గగన్ మూన్ సన్నాహక ప్రయోగాల్లో భాగంగా నిర్వహించే మానవరహిత అంతరిక్ష యాత్ర కోసం క్రూ మాడ్యూల్ను సిద్ధం చేసినట్లు ఇస్రో వెల్లడించింది.బెంగళూరు లోని లిక్విడ్ ప్రొపల్షన్ సెంటర్లో మాడ్యూల్కు ప్రొపల్షన్ వ్యవస్థలను అనుసంధానం చేసిన తర్వాత శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రానికి పంపినట్లు ఇస్రో తెలిపింది. అన్ క్రూ మిషన్ను మార్చి నెలలో, మానవసహిత మిషన్ను వచ్చే ఏడాది ప్రయోగించే అవకాశమున్నట్లు పేర్కొంది.

దేశ ఐక్యతకు పాటుపడదాం

మత సామరస్యాన్ని కాపాడుకుందాం

జిల్లావ్యాప్తంగా సుభాష్‌చంద్రబోస్‌కు నివాళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్, యంత్రాంగం

'కుల, మత, ప్రాంతాలవారీగా దేశం విచ్ఛిన్నం కాకుండా, ఐక్యతకు పాటుపడటమే నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు మనం ఇచ్చే అసలైన నివాళి' వక్తలు ఉద్ఘాటించారు. మతసామరస్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని నేతాజీ సుభాష్ ఫౌండేషన్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

గురువారం తిరుపతి కాటన్‌మిల్లు వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతాజీ సుభాష్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ అజీమ్ బాష మాట్లాడుతూ ఆనాడు సుభాష్ చంద్రబోస్ దేశాన్ని సమైక్యంగా ఉంచడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని, ఆయన త్యాగం నేటి యువతరానికి ఆదర్శమని తెలిపారు. సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ దేశం కోసం దానిని పక్కనపెట్టి నిలబడ్డారని కొనియాడారు. పదేళ్లకు పైగా జైలు జీవితం గడపడమే కాకుండా విదేశాలలో సైన్యాన్ని నిర్మించి బ్రిటిష్ పాలనను కూల్చడం కోసం సాయుధ తిరుగుబాటుకు పూనుకున్నారని తెలిపారు. ఆ రోజుల్లోనే దేశ స్వాతంత్ర్యం కోసం పత్రికను, రేడియోను నడిపిన మహాయోధుడు అన్నారు. నేటి పాలకులు దేశంలో మతోన్మాద చిచ్చుపెట్టి విచ్ఛిన్నం చేస్తున్నారని తెలిపారు. ఆనాడే సుభాష్ చంద్రబోస్ ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదం దేశద్రోహానికి ఒడిగడుతుందని హెచ్చరించారని గుర్తుచేశారు. నేడు దేశంలో కొన్ని మతాలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడుల వల్ల రాజకీయాలు నీచస్థితికి చేరుకున్నాయని తెలిపారు. నాడు సమరయోధులు తమ సర్వస్వం కోల్పోయి దేశం కోసం నిలబడితే, నేడు పాలకులు దేశంలో ఉన్న సర్వజనుల సంపదను స్వాహా చేస్తూ అదే ఆదర్శమైనట్టు ప్రకటిస్తున్నారని ఎద్దేవా చేశారు. యువత మేల్కొని దేశంలో జరుగుతున్న అవినీతి, దోపిడీ, మతోన్మాదాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నాడు నేరుగా విదేశీయులను వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తే, నేడు పరోక్షంగా పాలకులు విదేశీ పెట్టుబడులకు దాసోహం అని దేశాన్ని వారికి అప్పగిస్తున్నారని, సంపదను వారి పరం చేస్తున్నారని విమర్శించారు. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీని నిర్మించిన విధంగా నేటి యువత దేశ రక్షణ కోసం సైన్యం వలె సిద్ధమై అక్రమాలు అరికట్టాలని తెలిపారు. నాడు సుభాష్ చంద్రబోస్ మహిళలకు తన సైన్యంలో మహిళా రెజిమెంట్ ని ఏర్పరిచి దానికి లక్ష్మీ సెహగల్‌ను కమాండర్‌గా నియమించి మహిళలకు ఎంతో ఉన్నత స్థానాన్ని కల్పించాలని కొనియాడారు. నేడు మనువాదాన్ని ముందుకు తెచ్చి మహిళలను, దళితులను హీనస్థితికి నెట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి. సుబ్రహ్మణ్యం, కె .వేణుగోపాల్, ఎన్. మాధవకష్ణ, బుజ్జి, చిన్న నరేంద్ర, రాధాకష్ణ, జన విజ్ఞాన వేదిక నాయకులు మహమ్మద్ రఫీ, ఒ .వెంకటరమణ, కుప్ప స్వామి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు. గురువారం ఉదయం తిరుపతి మున్సిపల్ ప్రకాశం పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతాజీ ఫౌండేషన్ చైర్మన్ అజీమ్ బాష, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, వాకర్స్ అసోసియేషన్ నాయకులు కేశవులు, వెంకటరెడ్డి, గోపి, వెంకటముని, దేవప్రసాద్ పాల్గొన్నారు.

తిరుపతి సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట

స్విమ్స్‌లో...

స్విమ్స్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ పద్మావతి ఆస్పత్రిలో బ్లడ్‌బ్యాంక్ విభాగంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్డియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వనజాక్షమ్మ రక్తదానం చేశారు. బ్లడ్‌బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్‌బాబు, రేడియాలజీ విభాగ వైద్యులు డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు. రుయా ఆధ్వర్యంలోనూ రక్తదాన శిబిరం జరిగింది. సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రోజా రమణి, ప్రొఫెసర్ డాక్టర్ హరిబాబు యాదవ్, రుయా ఎఆర్‌ఎంఒ డాక్టర్ హరికృష్ణ, బ్లడ్‌బ్యాంక్ ఇన్‌ఛార్జి డాక్టర్ పరమేశ్వర్‌బాబు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, లక్ష్యాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధి, యజమాని, కార్మికుల మధ్య మొదటి కార్మిక ఒప్పందం నేతాజీ సారథ్యంలోనే జరిగిందని గుర్తు చేశారు. పెనగడం గురవయ్య, గంధం మణి, చుట్టు గురవయ్య, వెలివేంద్రం, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

రేణిగుంటలో... జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఒ.వెంకటరమణ ఆధ్వర్యంలో బాలుర పాఠశాలలో జరిగింది. ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేశారు. సోషల్ టీచర్ ఇమామ్‌ఖాన్ సుభాష్ చంద్రబోస్ జీవిత ఘట్టాలను వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలను, మతసామరస్యానికి చేసిన కృషిని విద్యార్థులు అలవరచుకోవాలన్నారు.

పుత్తూరులో... వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ సదాశివం ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రతి విద్యార్థి నేతాజీ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తితో నడవాలన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

తిరుపతిలో..

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం), గూడూరు టౌన్

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని రవాణా శాఖ అధికారి మురళీమోహన్ తెలిపారు. గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తిరుపతి – కరకంబాడి మార్గంలోని జీవకోన కూడలి వద్ద ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో 2కె హ్యాకథాన్ నిర్వహించారు. ఎఎస్‌పి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. చిన్నపాటి పొరబాట్ల వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, హెల్మెట్ ధారణ వల్ల ప్రాణాలకు రక్షణ ఉంటుందన్నారు. హెల్మెట్ ధరించి వాహనాన్ని నడుపుతున్న వారికి రోజా పువ్వులను ఇచ్చి ఆర్టీవో, ట్రాఫిక్ డిఎస్‌పి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రామకృష్ణాచారి, రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సుబ్రమణ్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రహదారి భద్రత మీ జీవితానికి రక్ష' అని గూడూరు ఎంఎల్‌ఎ సునీల్‌కుమార్ అన్నారురర. ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కిషోర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఆజాద్ జాకీర్, శాంతి, ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో... అతివేగంతో వాహనాలు నడపరాదని ఆర్టీవో అనీల్‌కుమార్, సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలన్నారు.

గూడూరులో...

శివరాత్రి వేళ...శివశివా..!

బాగున్న డివైడర్లు కూల్చివేత కాంట్రాక్టర్ల కోసమేనా హడావిడి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మరో నెల రోజుల్లో శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు ఒకవైపు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు నిర్మాణ పనులూ జరుగుతున్నాయి. వీటికి తోడు మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారులు నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే బాగున్న డివైడర్లను కూల్చివేసి కొత్తగా నిర్మాణం చేపట్టడం చర్చనీయాంశమయ్యింది. రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. అయితే మహాశివరాత్రి లోపు ఈ పనులు పూర్తయ్యేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒకవేళ పూర్తవ్వకపోతే శివరాత్రికి వచ్చే భక్తులకు శిథిలాలే దర్శనమివ్వనున్నాయి.

అధికారుల అవగాహన లోపం

అధికారుల అవగాహనా లోపం కారణంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు భిక్షాల గాలిగోపురం నుంచి టూరిస్ట్ బస్టాండ్ వరకు 40 అడుగుల రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి భూసేకరణ సమస్య ఉంది. ఇది చాలదన్నట్లు మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారులు కూడా పనులను ప్రారంభించారు. పట్టణంలోని ఏపీ సీడ్స్ సర్కిల్ నుంచి రామసేతు వంతెన వరకు ఉన్న రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను ఒకవైపు కూల్చివేశారు. డివైడర్ల మధ్యలో ఉన్న వివిధ రకాల మొక్కలను తొలగించేశారు. డివైడర్ను వెడల్పు చేయనున్నారు. అంతేగాకుండా సిమెంట్ రోడ్డును ఒక మీటరు వెడల్పు చేయడానికి ఆర్ అండ్ బి అధికారులు పనులు త్వరలో ప్రారంభించనున్నారు. ఆరేడు సంవత్సరాల క్రితం డివైడర్ల నిర్మాణం జరిగింది. డివైడర్లు ఎక్కడా దెబ్బ తినలేదు. అయితే డివైడర్ వెడల్పు తక్కువగా ఉందనే సాకుతో ఒకవైపు కూల్చివేసే పనులు జరుగుతున్నాయి. డివైడర్ వెడల్పును పెంచనున్నారు. ఈ పనులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతుండగా, రహదారులు భవనాల శాఖ అధికారులు సిమెంట్ రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. 20 రోజుల్లో నిర్మాణం పూర్తవుతుందని మున్సిపాలిటీ డీఈ చెబుతున్నారు. దీనివల్ల వాహనాల రాకపోకలకూ అంతరాయం కలుగుతున్నది. 53 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. నెల రోజుల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా, ఉత్సవాలకు ముందు పనులను ప్రారంభించడం అధికారుల అలసత్వం అవగాహన లోపమే అని చెప్పక తప్పదు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే డివైడర్ల నిర్మాణం జరిగింది. పూల మొక్కలు పెట్టి రెండు వైపులా రంగులు కూడా వేశారు. బాగున్న డివైడర్లను కూల్చివేసి తిరిగి నిర్మాణం చేయాలనే ఆలోచనపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎన్నో సమస్యలు ఉండగా లక్షణంగా ఉన్న దాన్ని కూలగొట్టి, నిర్మాణం చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. అందులోనూ మహాశివరాత్రి సమయంలో ఈ పనులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాశివరాత్రికి శివయ్యను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు శిథిలాలను చూసి బాధపడే అవకాశం అధికారులు కల్పిస్తున్నారు.ఏడు నెలల కిందట రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అప్పటినుంచి పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే ఈ పనులు చేపట్టారన్న విమర్శలూ లేకపోలేదు.

రోడ్డు వెడల్పు పేరుతో బాగున్న డివైడర్లను కొట్టివేసిన దృశ్యం

28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి సిటి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీ రథసప్తమి జరగనుంది. ఈ సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6.30 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా జనవరి 28న కల్యాణోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టీటీడీ రద్దు చేసింది.

న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు కె.రమణయ్య ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. గోంగోర, చిర్రాకు, తోటాకు, మెంతాకు, బెండకాయ, చిక్కుడు, సొరకాయ, బీరకాయ, ముల్లంగి తదితర కూరగాయల విత్తనాలను నాటించారు. ఈ కిచెన్ గార్డెన్ ద్వారా విద్యార్థులకు పోషకాలతో కూడిన మెనూ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంద్ర, ధనంజయులు, కిషోర్, మస్తానయ్య, శ్రీహరి, ఆయమ్మ పాల్గొన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఎంఇఒ పరిశీలించారు.

ఎంఇఒ ఆధ్వర్యంలో...న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు

దేశాభివృద్ధిలో ఆక్వాకల్చర్ పురోగతి కీలకం

ప్రజాశక్తి - క్యాంపస్ :

దేశాభివృద్ధిలో ఆక్వాకల్చర్ పురోగతి కీలకమనీ మలేషియాలోని టెరెంగాను డైరెక్టర్ డా.ఎం.హెచ్.డి. ఇఖ్వానుద్దీన్ అబ్దుల్లా పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రోబయాలజీ అండ్ బయోటెక్నాలజీ సహకారంతో 23 జనవరి 2025 న ఆరోగ్య వ్యవసాయం, పర్యావరణ సుస్థిరత, మైక్రోబియల్ టెక్నాలజీ, బయో ఇంజినీరింగ్‌లో గ్లోబల్ అడ్వాన్స్‌లపై 2 రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మలేషియాలోని టెరెంగాను డైరెక్టర్ డా.ఎం.హెచ్.డి. ఇఖ్వానుద్దీన్ అబ్దుల్లా మాట్లాడుతూ క్రస్టేసియన్ ఆక్వాకల్చర్ పురోగతి గురించి వివరించారు. ఆక్వా కల్చర్ నిర్వాహణ, ప్యాకింగ్, మార్కెటింగ్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో విసి ప్రొ.వి.ఉమ, ప్రొఫెసర్.టి.సుధ, సదస్సు కన్వీనర్ ప్రొ.ఆర్.జయ మాధురి, డైరెక్టర్ ప్రొ.పి.సువర్ణలతాదేవి, కో కన్వీనర్ ప్రొ.చండీకుమారి, ప్రొ.పి.జ్యోస్న, ఆర్.ఉష, జాన్ సుష్మ, బి.కిషోరి పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటి

పానకం , వేమూరు, గంగనగుంట, మిట్టమీద కండ్రిగ , కస్తూరి కండ్రిగ, ముండ్లపూడి ఫీడర్లు మరమ్మత్తులు కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇఇ వి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రపంచ సవాళ్లను అధిగమిద్దాం

తిరుపతి ఐఐటీలో పివోట్

ప్రజాశక్తి–, శ్రీకాళహస్తి

ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెను మార్పులు, కొత్త ఆవిష్కరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకత చాలా ఉందని తిరుపతి ఐఐటి డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక తిరుపతి ఐఐటీలో గురువారం పాన్–ఐఐటి వరల్డ్ ఆఫ్ టెక్నాలజీ (పివోట్) శాటిలైట్ ఈవెంట్‌ను ఇవాళ నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ శాస్త్రవేత్తలు, ఐఐటీ పూర్వ విద్యార్థులు, స్థానిక విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీల్స్ గ్లోబల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), రాష్ట్ర సహకారంతో కార్యక్రమం జరిగింది. సీఐఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వీ మురళీ కష్ణ, రతన్ అగర్వాల్, వీల్స్ ఫౌండేషన్ నుంచి మూర్తి శంకరన్ లు శక్తిపై వారి దక్కోణాలను పంచుకున్నారు. తిరుపతి ఐఐటీ, వీల్స్ మధ్య కుదిరిన ఎంఓయుపై గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ డీన్ శశిధర్ గుమ్మా, వీల్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ రతన్ అగర్వాల్ సంతకం చేశారు. విక్షిత్ భారత్ కోసం సైద్ధాంతిక పరిశోధనలు జరగాలని నిపుణులు ఆకాంక్షించారు. సుస్థిరమైన అభివద్ధి కోసం, ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడంపై పలువురు ఉపన్యాసాలు ఇచ్చారు.

28, 29 తేదీల్లో... ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - నాయుడుపేట

ఈనెల 28, 29 తేదీల్లో తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి భగత్‌రవి పిలుపునిచ్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్స్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు. రవి మాట్లాడుతూ నాయుడుపేటలోని విద్యారంగ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిదులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి గృహాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించి, భవిష్యత్ ఉద్యమాలను మహాసభల్లో రూపొందించుకుంటామని తెలిపారు. నాయకులు మనోజ్, వరప్రసాద్, సుకుమార్, సూర్య పాల్గొన్నారు.

'లా' సెమిస్టర్ ఫలితాలను తక్షణమే విడుదల చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ :

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లా లో నిర్వహించిన 2022–24 విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేత సుందర్ మాట్లాడుతూ ఎల్ ఎల్ ఎం కోర్సు సంబంధిత రెండు, నాలుగు సెమిస్టర్ ఫలితాలు జాప్యం కావడం వలన అనేకమంది విద్యార్థులు తమ యొక్క ఉపాధి అవకాశాలను కోల్పోయి నిరుద్యోగులుగా మారుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ నిదానం కోటేశ్వరరావు, రెడ్డి మోహన్ పాల్గొన్నారు.

'శ్రీ విద్యా'లో 34మందికి ఉద్యోగాలు

పుత్తూరు టౌన్... గోవిందపాలెం శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలో ఉద్యోగాలకు 165 మంది పాల్గొనగా, ఇంటర్వ్యూలో 34 మంది ఎంపికయినట్లు ప్లేస్‌మెంట్ అధికారి శశికుమార్ తెలిపారు. వీరికి ఫస్ట్‌సోర్స్ అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా కళాశాల ఛైర్మన్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, ఎంబిఎ, ఎంసిఎ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్ పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెళ్లకూరు

నెల్లూరులో ఫిబ్రవరి 1-3 తేదీల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, మండల నాయకులు జి.రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండలం నుంచి వందలాదిగా మహాసభలకు తరలి రావాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. సిపిఎం చేస్తున్న పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసు, ఆది పాల్గొన్నారు.

చెన్నూరును పంచాయతీగానే కొనసాగించండి

గూడూరు టౌన్: మండల పరిధిలోని చెన్నూరు గ్రామాన్ని గూడూరు మున్సిపాలిటీలో చేర్చొద్దని, గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని గ్రామస్తులు వినతులు అందజేశారు. గురువారం గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొన్నారు. తిరుపతి పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

భీమునిచెరువులో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - నారాయణవనం

మండల పరిధిలోని పిహెచ్‌సి పరిధిలో భీమునిచెరువు సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ రాగసుధ తెలిపారు. 24న ఎరికంబట్టు, 27న కొండంచెరువులో శిబిరాలు జరుగుతాయని తెలిపారు. స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్యభాను పాల్గొన్నారు.

రేపు జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

ఈనెల 25న శనివారం గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన ఉదయం 10.30కు జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పిటిసి హాజరుకావాలని, ప్రజా సమస్యలపై చర్చ ఉంటుందని తెలిపారు.

పొలాల్లో ఎలుకల నివారణపై అవగాహన

నాయుడుపేట :

పంటలు తినేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్న పంట పొలాల్లో ఎలుకలను నివారించేందుకు సామూహిక ఎలుకలు నిర్మూలన కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు మండలంలోని అన్నమేడు గ్రామంలో గురువారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.ప్రసాద్ రావు మాట్లాడుతూ ఎలుకలకు విషపు ఎరను ఎలా తయారు చేసుకోవాలో చేసి చూపించారు. పంట పొలాల్లోని బొరియల్లో మందు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జోగి గణేష్, ఎఇఒ పుట్టయ్య, విఎఎ ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

దళితులకు ఇంటి స్థలాలివ్వాలని వినతి

బిఎన్ కండ్రిగ : కబ్జాదారుల నుంచి భూమిని కాపాడి, దళితులకు ఇంటి స్థలాలను ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కనమనంబేడు గ్రామ పంచాయతీకి సంబంధించి 252, 253, 254 పరిధిలోని మొత్తం 15 ఎకరాల విస్తీర్ణంలో అనాధీనం భూమిని డాక్టర్ బత్తయ్యనాయుడు కబ్జాచేశాడని నాయకులు చిన్నిరాజా, కత్తిధర్మయ్య వాపోయారు. కనమనంబేడు రెవెన్యూలో వందల ఎకరాల భూమిని పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు దానధర్మం చేశామని, ప్రస్తుతం జనాభా పెరిగిపోయినందు వల్ల ఒక్కో ఇంట్లో రెండు మూడు కాపురాలు ఉంటున్నాన్నారు. దళితులకు ఇళ్లస్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు.

శ్రీవారిమెట్టు నడకమార్గంలో సర్వదర్శనం టోకెన్లు జారీ

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు శ్రీవారి మెట్టు మార్గంలో నడిచి వెళ్లే భక్తులకు గురువారం టిటిడి సర్వదర్శనం టోకెన్లనున జారీ చేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి గత 14 రోజులుగా టోకెన్ల జారీని నిలిపివేసింది. వైకుంఠ ఏకాదశి ఘట్టం ముగియడంతో నడిచి వెళ్లే భక్తులకు శ్రీవారి మెట్టు వద్ద దర్శనం టోకెన్ల జారీని గురువారం పున్హప్రారంభించారు. నడిచి వెళ్లే భక్తులకు మార్గమధ్యంలో టోకెన్లను టిటిడి విజిలెన్స్ విభాగం సిబ్బంది పరిశీలించి టిటిడి స్టాంప్ వేస్తారు. ఈ స్టాంపు వేసిన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే శ్రీవారి దర్శనానికి క్యూకాంప్లెక్స్ వద్ద అనుమతి ఇస్తారు. రోజుకు 5వేల టోకెన్లను జారీ చేయనున్నట్లు టిటిడి పేర్కొంది. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

తిరుపతిలో అన్నదానం

చంద్రగిరిలో...

రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి

జిల్లావ్యాప్తంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని టిడిపి శ్రేణులు కొనియాడాయి. జిల్లావ్యాప్తంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ కేక్‌లను కట్‌చేసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించాయి. రక్తదానాలు, అన్నదానాలు చేశాయి.



శ్రీకాళహస్తిలో..

తిరుపతి రుయా ఆస్పత్రి వద్ద ఎన్డీఏ నాయకులు పేదలకు అన్నదానం చేశారు. టిడిపి పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, నరసింహయాదవ్, జీవకోనలోని సత్యనారాయణపురంలో కార్పొరేటర్ అన్నా అనిత ఆధ్వర్యంలో భారీ కేక్‌లను కట్ చేశారు. ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధికి నారా లోకేష్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఎన్‌డిఎ ఆధ్వర్యంలో మన్నూరు సుగుణమ్మ, కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో తిరుమల అఖిలాండం వద్ద 511 కొబ్బరికాయలను కొట్టి, మూడు కేజీల కర్పూరాన్ని వెలిగించారు. ఎస్వీయూ క్యాంపస్‌లో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనందగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.రామ్మోన్ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, తుడ మాజీ ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు.

పుత్తూరులో... ఎంఎల్ఎ గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో కార్వేటినగరం సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేశారు. వేదవ్యాస డిగ్రీ కాలేజీలో ఎన్టీఆర్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి, విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, టిడిపి బీసీ సెల్ నాయకులు ఎలుమలై అమ్ములు పాల్గొన్నారు.

నారాయణవనంలో.. శ్రీదుండి వినాయకుని ఆలయంలో లోకేష్ పేరుతో ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అర్చన నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టారు. భారీ కేక్ కట్ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పేదలకు అన్నదానం చేశారు. మాజీ నెడ్‌క్యాప్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం, జడ్‌పి ఫైనాన్స్ కమిటీ మెండర్ కోనేటి సుమన్ పాల్గొన్నారు. **పిచ్చాటూరులో** ...ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ ఇలంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

బుచ్చినాయుడు కండ్రిగలో... పార్టీ అధ్యక్షులు ఎం.సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. **నాగలాపురంలో..** ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో బజారువీధిలోని గాంధీ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. శ్రీనివాస యాదవ్, సుబ్రమణ్య రాజు, పార్థిబన్, ఆటో బాలాజీ, రుద్రయ్య, ఎస్ఎం సురేష్, బాబా పళణి పాల్గొన్నారు. **పెళ్లకూరులో...** ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అన్నదానానికి సహకరించిన పేరం రమేష్‌నాయుడుకు అభినందనలు తెలిపారు. **గూడూరు టౌన్‌లో...** ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనలో అనేక కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రానికి పలు పరిశ్రమలు తీసుకొచ్చేలా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. శీలం కిరణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు పాల్గొన్నారు. సంగం థియేటర్ కూడలి వద్ద రాష్ట్ర కాపునాడు కార్యదర్శి కంకణాల పెంచల్‌నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, పేదలకు చీరలు, దుప్పట్లు పంచిపెట్టారు. **కెవిబిపురంలో...** సాయిబాబా గుడి వద్ద ప్రత్యేక పూజలను అధ్యక్షులు రామాంజులునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో యువగళం యాత్ర నిర్వహించి అండగా నిలిచారన్నారు. భారీ కేక్ కట్‌చేసి, అన్నదానం చేశారు. **రామచంద్రాపురం (చంద్రగిరి)లో...** గురువారం ఉదయం టవర్‌క్లాక్ వద్ద బాణసంచా పేల్చి ఎంఎల్ఎ పులివర్తి నాని ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.సుబ్రమణ్యం నాయుడు, ఎస్.గౌస్‌బాషా, కుమార్ రాజారెడ్డి, దుబాసి రామ్మూర్తి పాల్గొన్నారు. రామచంద్రాపురంలో మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్ధన్‌చౌదరి, కె.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అక్షయ క్షేత్రంలో ప్రత్యేక ప్రతిభావంతులకు పండ్లు పంపిణీ చేశారు. **సూళ్లూరుపేటలో...** అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఎంఎల్ఎ విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 కేజీల కేక్ కట్‌చేసి, మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదల పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. **శ్రీకాళహస్తిలో** ఎంఎల్ఎ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. లోకేష్ మార్కు పాలనతో రాష్ట్రం అభివద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే బొజ్జల కితాబిచ్చారు. టిడిపి పట్ల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. అదేవిధంగా తొట్టంబేడు మండలంలోని చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీలో టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. **కోటలో...** సామాజిక ఆరోగ్య కేంద్రంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం నిర్వహించారు. **పాకాలలో...** పులివర్తి సుధ ఆధ్వర్యంలో జరిగింది.

క్రైం న్యూస్

అస్సాంకు ఎర్రచందనం అక్రమ రవాణా

రూ. 4.5 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు అరెస్టు

పక్కా వ్యూహంతో స్మగ్లింగ్ కట్టడి: సుబ్బరాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల పై పక్కా వ్యూహంతో కార్యచరణ అమలు చేస్తున్నామని, అందులో భాగంగా వాహన తనిఖీలను ముమ్మరం చేశామని టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిధిలోని చిత్తూరు – వేలూరు మార్గం పానాటూర్ సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద టాస్క్ ఫోర్స్ సిబ్బంది వాహన తనిఖీలు ఆకస్మికంగా చేపట్టారన్నారు. గమనించిన అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు తమ కంటైనర్ వాహనాన్ని ఆపి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తమై వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారు ప్రయాణించిన కంటైనర్ వాహనం తెరిచి చూడగా అందులో 7 టన్నుల 413 ఎర్రచందనం దుంగలు ఉన్నాయన్నారు. వీటి విలువ బహిరంగ మార్కెట్లో 4.5 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. గురువారం తిరుపతి టాస్క్ ఫోర్స్ కేంద్ర కార్యాలయం వద్ద ఈ పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలు, అంతరాష్ట్ర స్మగ్లర్ల వివరాలను టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు, ఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి మీడియాకు వివరించారు. పట్టుబడ్డ స్మగ్లర్లను విచారించగా తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాలోని గోదాము నుండి ఈ ఎర్రచందనం దుంగలను అస్సాం రాష్ట్రానికి తరలిస్తున్నట్లు చెప్పారన్నారు. పట్టుబడ్డ అంతరాష్ట్ర స్మగ్లర్లు తమిళనాడుకు చెందిన నరేంద్ర కుమార్, అస్సాం కు చెందిన బినోయ్ కుమార్, రాజస్థాన్ కు చెందిన విజయ్ జ్యోషి గా గుర్తించామన్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్ద మొత్తంలో ఎర్రచందనం దుంగలను పట్టుకున్న అధికారులు, సిబ్బందికి రివార్డులను ప్రకటించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రుయా ఆసుపత్రి ప్రాంగణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. రుయా ఆసుపత్రిలోని ఓపి ఎదుట సుమారు 50 సంవత్సరాలు వయసు గల వ్యక్తి మృతి చెందాడు. రుయా ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి, మతదేహాన్ని రూయా మార్చురీకి తరలించారు. మృతుడిని గుర్తించిన వారు వెస్ట్ పోలీసులను సంప్రదించాలని సూచించారు.

అక్షరాస్యత సాధించడమే 'ఉల్లాస్' లక్ష్యం

ప్రజాశక్తి - సత్యవేడు

ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతను సాధించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని తిరుపతి జిల్లా ఉల్లాస్ జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో వాలంటీర్ టీచర్ల్కు, రెండో విడత ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి హాజరయ్యారు. ఉల్లాస్ జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ కేరళ తరహాలో నూటికి నూరు శాతం ఇక్కడ కూడా అక్షరాస్యత సాధించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నేపథ్యంలో అభ్యాసకులకు ఆర్థిక అక్షరాస్యతను నేర్పించాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి మండలంలో 43 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. దీని ద్వారా 432 మంది అభ్యాసకులకు వాలంటీర్ టీచర్స్ అక్షరాలను నేర్పించడంతోపాటు ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతపై బోధిస్తారు అన్నారు.

సూపర్వైజర్ తామస్ మాట్లాడుతూ ఉల్లాస్ కేంద్రాలను అంగన్వాడి, రచ్చబండ, దేవాలయాల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు. ప్రతిరోజు రెండు గంటల పాటు అభ్యాసకులకు వాచకాల పాఠాలను నేర్పించాలన్నారు. ముఖ్యంగా బొమ్మల ద్వారా, వీడియోలు ద్వారా అభ్యాసకులకు సులువుగా అర్థమయ్యేలా నేర్పాలన్నారు. పైగా ప్రతిరోజూ కేంద్రం నిర్వహించి సంబంధిత వాలంటీర్ టీచర్ల ఫోటోలను మొబైల్లో అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. జనవరి 23 నుంచి మార్చి నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ పయని, శివకుమార్, పురుషోత్తం, మంగయ్య తదితరులు పాల్గొన్నారు

'ఉపాధి'తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి : పీడీ

ప్రజాశక్తి-వెంకటగిరి

ఉపాధిహామి పనులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఉపాధిహామి తిరుపతిజిల్లా ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస ప్రసాద్ తెలియజేశారు. గురువారం మండల పరిధిలోని యాతలూరు గ్రామంలో జరిగిన పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ఈపథకంలో పెట్టుకోవాలన్నారు. మినీ గోకులం స్కీమ్ కింద అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. వేతనాలు 300రూపాయలు తగ్గకుండా పనులు పెట్టాలని ఫీల్డ్‌అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు. యాతలూరు మాజీ సర్పంచ్ బర్రి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శలు..పలకరింపులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, తిరుపతి రూరల్ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం పర్యటించారు. ముందుగా చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లి గ్రామంలో వైసీపీ నేత మణి యాదవ్ తండ్రి మునిరత్నం యాదవ్ మరణించడంతో ఆ ఇంట జరిగిన కర్మక్రియలకు హాజరై పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ సర్పంచ్ విజయకుమార్ తల్లి మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే మట్లివారిపల్లికి చెందిన రాజారెడ్డి ఇంట జరిగిన తన తల్లి సంవత్సరీకంలో పాల్గొన్నారు. అనంతరం నాగేవాండ్లపల్లికి చెందిన కొండారెడ్డి తల్లి అచ్చమ్మ చిత్ర పటానికి పూలు వేసి అంజలి ఘటించారు. కోడే కంభం వారి పల్లికి చెందిన రఘునాథ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన తండ్రి రెడ్డెప్ప రెడ్డి మరణించడంతో ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ తర్వాత పాలమాకులపల్లికి చెందిన వెంకటస్వామి మతికి సంతాపం తెలిపారు. అంతకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై ఆత్మీయంగా పలుకరిస్తూ స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు..

'రాళ్ళపల్లి' వారి కృషి మరువలేనిది

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో శ్రీ రాళ్ళపల్లి అనంతకష్ణ శర్మ విశేష కృషి చేశారని ఆయన మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త తెలిపారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గురువారం ఉదయం శ్రీ రాళ్లపల్లి అనంతకష్ణశర్మ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఆచార్య రాళ్లపల్లి దీప్త అధ్యక్షోపన్యాసం చేస్తూ రాళ్లపల్లి వారికి సంగీతం, సాహిత్యం రెండు కళ్ళు లాంటివని, శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయడంతోపాటు వందల కతులను స్వరపరిచారన్నారు. రాగి రేకుల్లో పేర్కొన్న రాగాలతోనే స్వరపరిచారని, ఈ రాగాలు ప్రస్తుతం లేకపోయినా అన్నమయ్య కాలం నాటి సమకాలీన సంగీతాన్ని దృష్టిలో ఉంచుకుని బాణీలు కూర్చారని తెలియజేశారు. ఈయనకు సంస్కృతం, ప్రాకతం, తెలుగు, కన్నడ భాషల్లో మంచి పాండిత్యం ఉందని, ఈ కారణంగానే అన్నమయ్య రాగిరేకుల్లోని సాహిత్యాన్ని చక్కగా అర్థం చేసుకుని పరిష్కరించారని వివరించారు. గౌరిపెద్ది వేంకట శంకర భగవాన్, సొరకాయల కష్ణారెడ్డి, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు రాజగోపాలరావు పాల్గొన్నారు.

మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శిగా కరీముల్లా

ప్రజాశక్తి–శ్రీకాళహస్తి

కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన షేక్ కరీముల్లా నియమితులయ్యారు. ఆయనకు జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. తనకు పదవి రావడానికి కారణమైన నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డికి ఈ సందర్భంగా కరీముల్లా కతజ్ఞత తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కరిముల్లా తెలిపారు.

నేడు తిరుపతి ఎమ్మెల్యేచే 'బీస్' డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి 'బీస్ 2025' డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు బీస్ చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నీలం నరేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి తోకల అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి పట్టణంలోని అరే నెక్స్ట్ హోటల్ లో శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు చేతులమీదుగా బీస్ డైరీ–2025 ని ఆవిష్కరించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న బలిజ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు.

నేడు జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్

భారతీయ భాషా సమితి, ఏబిఆర్ఎస్ఎం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన సెమినార్ బ్రోచర్ ను సంస్కృత విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కష్ణమూర్తి, ఏ.బి.ఆర్.ఎస్.ఎమ్ జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ ఆవిష్కరించారు. నేటినుంచి 2 రోజులు జరగనున్న ఈ జాతీయ సదస్సులో తిరుపతిలోని వివిధ విశ్వవిద్యాలయాల ఉప కులపతులు ఐఐటి, ఐజర్ డైరెక్టర్లు, విద్యావేత్తలు అందరూ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఆర్జె రమాశ్రీ, సెమినార్ కన్వీనర్ డాక్టర్ బుల్టిదాస్, కో కన్వీనర్ డాక్టర్ కనపాల కుమార్ పాల్గొన్నారు.

హీరో నితిన్‌ను కలిసిన తెలుగు యువత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ సినీ హీరో నితిన్ ను గురువారం శ్రీ కాశీ పట్టణానికి చెందిన తెలుగు యువత స్థానిక రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నితిన్ తిరుమల వెంకన్న దర్శనార్థం రాగా నాగమల్లి దుర్గా ప్రసాద్, బాలాజీ రెడ్డి, వినయ్ కుమార్, సాయి నాయుడులు ఘన స్వాగతం పలికి ప్రయాణం ఏర్పాట్లు చేశారు.

డిఎస్‌పి శ్యామ్ సుందర్‌కు సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్యాంసుందర్ ను గురువారం ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. శివరాజు ఆధ్వర్యంలో పలువురు దళిత యువజన సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్యాంసుందర్ కు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో పోలీసు శాఖకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఏపీ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మాణికంఠ రెడ్డి, బాలరాజు, రవి కుమార్, గణేస్, రవికుమార్, రాజగోపాల్, మురగయ్య పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 410 OF 2023, O.S.NO: 55 OF 2021

Canara Bank, Gudur (Eastwhile Syndicate Bank), Rep. by its Manager ....Petitioner/Plaintiff

Vs

1. Dasari Ajaya Ghosh and others ....Respondents/Defendants

To
R3. Dasari Anuradhamma, W/o late Ajaya Ghosh, Near Railway station, Sullurupeta town and Mandal, Tirupati District.

పై నెంబరు పిటిషన్ నందు 1వ రెస్పాండెంట్ వారసులుగా 3వ రెస్పాండెంట్ ను చేర్చమని పిటిషన్ దాఖలు చేసినందున 3వ రెస్పాండెంట్ నోటీసుకు గాను తేది.07-02-2025న వాయిదా వేసియున్నారు. కావున పై పిటిషన్ విషయమై 3వ రెస్పాండెంట్ కి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
టి. రఘురామిరెడ్డి
పిటిషనర్ తరపున న్యాయవాది, గూడూరు.

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 411 OF 2023, O.S.NO: 55 OF 2021

Canara Bank, Gudur (Eastwhile Syndicate Bank), Rep. by its Manager ....Petitioner/Plaintiff

Vs

1. Dasari Ajaya Ghosh and others ....Respondents/Defendants

To
R3. Dasari Anuradhamma, W/o late Ajaya Ghosh, Near Railway station, Sullurupeta town and Mandal, Tirupati District.

పై నెంబరు పిటిషన్ నందు 1వ రెస్పాండెంట్ వారసులుగా 3వ రెస్పాండెంట్ ను చేర్చమని పిటిషన్ దాఖలు చేసినందున 3వ రెస్పాండెంట్ నోటీసుకు గాను తేది.07-02-2025న వాయిదా వేసియున్నారు. కావున పై పిటిషన్ విషయమై 3వ రెస్పాండెంట్ కి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
టి. రఘురామిరెడ్డి
పిటిషనర్ తరపున న్యాయవాది, గూడూరు.

మహారాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 412 OF 2023, O.S.NO: 55 OF 2021

Canara Bank, Gudur (Eastwhile Syndicate Bank), Rep. by its Manager ....Petitioner/Plaintiff

Vs

1. Dasari Ajaya Ghosh and others ....Respondents/Defendants

To
R3. Dasari Anuradhamma, W/o late Ajaya Ghosh, Near Railway station, Sullurupeta town and Mandal, Tirupati District.

పై నెంబరు పిటిషన్ నందు 1వ రెస్పాండెంట్ వారసులుగా 3వ రెస్పాండెంట్ ను చేర్చమని పిటిషన్ దాఖలు చేసినందున 3వ రెస్పాండెంట్ నోటీసుకు గాను తేది.07-02-2025న వాయిదా వేసియున్నారు. కావున పై పిటిషన్ విషయమై 3వ రెస్పాండెంట్ కి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
టి. రఘురామిరెడ్డి
పిటిషనర్ తరపున న్యాయవాది, గూడూరు.

IN THE COURT OF ADDITIONAL DISTRICT NO.IV JUDGE AT PONNERI
MCOP NO: / In IA No.39 /2023

Pernati Venkataswamy - **Petitioner**

Vs

1.Vee Vee Bus Service Private Limited
2.Go Digit General Insurance Co. Ltd
- **Respondents**

To
R1: Vee Vee Bus Service Private Limited, Ground Floor, H.No.10-2 Tada Post, Sriharikota Colony, Varadaiahpalaiyam, Chittoor District, Andhra Pradesh-517 541.
-1st Respondent

Please take Notice that the above case was filed by the Petitioner for Compansation, same was posted for your appearance to make any Objection on 26/ 02/2025 at 10.30 A.M. either in person or through your counsel if you fail to appear on that day case will be decided as Exparte.

S.C.PALLAVAN, B.SC.,B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
MCOP NO: 253/2023

Bhuvaneswari - **Petitioner**

Vs

1.Manikandan
2.The National Insurance Co. Ltd
- **Respondents**

To
R1: Manikandan,"S/o.Marimuthu,"D.No.18-162, Sai Nagar, Yalamala Kuduru, Vijayawada, Penamuluru, Krishna, Andhra Pradesh-520007 **-1st Respondent**

Please take Notice that the above case was filed by the Petitioner for Compansation, same was posted for your appearance to make any Objection on 21/ 02/2025 at 10.30 A.M. either in person or through your counsel if you fail to appear on that day case will be decided as Exparte.

S.C.PALLAVAN, B.SC.,B.L.,
Counsel for Petitioner